# ఘనంగా ఇంద్రప్రస్థ ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయకుడి శోభాయాత్ర





**ప్రజావినికిడి,(నాగోల్):ప్రతినిధి,**
నాగోల్ డివిజన్ పరిధి లోని ఇంద్రప్రస్థ ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయకుడి శోభాయాత్ర ఎంతో కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు, మహిళలు,పిల్లలు కోలాటాలతో డీజే ఆట పాటలతో సందడి వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ,గత 11 ఏళ్ల నుండి ఇక్కడ విఘ్నేశ్వరుని ప్రతిష్టించి పూజలు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా భజనలు, హెూమాలు, కుంకుమార్చన, దాండియా ఆటలు, తంబోలా,సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ తలపెట్టిన ఈ వినాయక చవితిని అందరూ కులమతాలకతీతంగా సంఘటితంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరపకుండా శాంతి యుతంగా స్నేహభావంగా నిర్వహించుకోవాలని సూచించారు. మా దగ్గర వినాయకుడిని తొమ్మిది రోజులు ఎంతో నిష్టగా భక్తిగా కొలిచి పదవరోజు ఎంతో ఘనంగా శోభాయాత్ర నిర్వహిస్తామని అన్నారు. మా దగ్గర విశిష్టత ఏంటంటే ఎప్పుడు కూడా మేము మట్టి గణపతినే ప్రతిష్టిస్తామని మా కాలనీలోనే జలమయం చేస్తామని అన్నారు. ఆ విఘ్నేశ్వరుడి దయ అందరికీ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుభాష్ రెడ్డి,మహేందర్ రెడ్డి, నరేష్,రాజలింగం, శ్రీనివాస్,ఇంద్రకరణ్ రెడ్డి,సీతారాం, పురుషోత్తం,సుధాకర్ రెడ్డి, అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి,మోహన్, మురళి,బాల్రెడ్డి పురుషోత్తం, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, భీమ్ రెడ్డి రామ్ రెడ్డి, శ్రావణ్,జగన్మోహన్ రెడ్డి,రాఘవేంద్ర రెడ్డి, కృష్ణమూర్తి, నారాయణమూర్తి, మహిళలు,పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం





**ప్రజావినికిడి,(అల్కాపురి):ప్రతినిధి, సెప్టెంబర్,6**యువ అసోసియేషన్ అల్కాపురి రోడ్ నెంబర్ 9సీ వారి ఆధ్వర్యంలో దశాబ్దం పైగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా మొదలయ్యాయి. శనివారం అన్నప్రసాద కార్యక్రమంలో 1200 మందికి పైగా భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. నిమజ్జనం సెప్టెంబర్ 8న జరగనుంది. ఈ కార్యక్రమంలో రిషి, అనిల్,వెంకట్,శ్రీధర్, సాయి,యువరాజ్, వివేక్,శౌరి,పవన్,ఏ. సాయి, బి.సాయి,పృద్వి , చైతన్య,సంతోష్, కౌశల్,విపుల్,వివేక్, కిరణ్,నందు, కందుకూరి శ్రీ శివ సాయి చైతన్య, తదితరులు మహిళలు,పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేశ బోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో 12 వేల వాటర్ బాటిల్స్ పంపిణీ



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** అనంత చతుర్దశి రోజున జరిగిన సామూహిక గణేష్ నిమజ్జనం తిలకించేందుకు ట్యాంక్ బండ్ వైపు ప్రజలు పోటెత్తారు. ప్రజలకు దారి పొడవున పలు స్వచ్ఛంద సంస్థలు అన్నప్రసాదాలు, త్రాగునీరు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా హిమాయత్‌నగర్ బిజెపి నాయకుడు కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో ఉచితంగా 12 వేల వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచందర్ రెడ్డి పాల్గొని,స్వయంగా ప్రజలకు వాటర్ బాటిల్స్ అందజేశారు. కార్యక్రమంలో పీ. ప్రసాద్,నర్సింఘ్ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షుడు మాధవి, శ్రీనివాస్,అర్జున్ సింగ్, సీతారాం,కార్తిక్, కేశబోయిన కవిత, రమేష్,భారత, యాదగిరి,సందీప్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకర్షణీయంగా నిలిచిన సర్దార్ పటేల్ గణేషుడు

**సర్దార్ పటేల్ గణేష్ అన్నదానం నిర్వహించిన: అన్నదాన ప్రభు లింగం ఆంజనేయులు దంపతులు...**

**ప్రజావినికిడి,(మహేశ్వరం):రావిరాల సెప్టెంబర్ 06,**
గణేష్ ఉత్సవాలు నిర్వహించడంలో రావిరాల గ్రామానికి చెందిన భక్తులు పోటీ పడుతూ ఉంటారు. అంగరంగ వైభవంగా రావిరాల గ్రామంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించారు.
అందులో భాగంగా రావిరాల గ్రామంలో సర్దార్ పటేల్ గణేషుడు అందరిని ఆకర్షించింది. సర్దార్ పటేల్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమం అన్నదాన ప్రభు లింగం ఆంజనేయులు దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా లింగం ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడు వద్ద అన్నదాన



కార్యక్రమం నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని భగవంతుని అవకాశం కల్పించిన పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం లింగం ఆంజనేయులు దంపతులను గ్రామస్తులు భక్తులు ఆశీర్వదించారు.




# పిల్లల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు

**రఘు చిల్డ్రన్స్%డ% జనరల్ హాస్పిటల్ సందర్శించిన బిజెపి నేతలు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య**

**రఘు చిల్డ్రన్ హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డులో రఘు చిల్డ్రన్స్ హాస్పిటల్ సందర్శించిన అనంతరం నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,చిన్న పిల్లల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు అని చిన్న పిల్లలకు వైద్యం చేయడం అంటే దేశానికి సేవచేసినట్టేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ లోని మహబూబ్ నగర్ రోడ్డులో నూతనంగా డాక్టర్ వినోద్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన రఘు చిల్డ్రన్ హాస్పిటల్ సందర్శించారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ,మన దేశ భవిష్యత్తు మన పిల్లలని మన పిల్లల ఆరోగ్యం బాగుండాలంటే సమర్థవంతమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని అలాంటి ఉద్దేశంతోనే రఘు చిల్డ్రన్స్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్, మల్చలం మురళి,పసుపుల ప్రశాంత్,గుడాల రమేష్,సుబ్రహ్మణ్యం,మరియు హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



**విఘ్నేశ్వరుని లడ్డుని కైవసం చేసుకున్న భవాని రెడ్డి..**

# వినాయక లడ్డుని కైవసం చేసుకున్న కుడుముల సత్తిరెడ్డి..(బృందం)..






**ప్రజావినికిడి,(నందిగామ):**
నందిగామ మండలం దేవుని మామిడిపల్లిలో వినాయక నవరాత్రులలో విశేష పూజలు అందుకున్న గణపయ్య వద్ద ఉన్న లడ్డును శనివారం రోజు నిమజ్జనం కు ముందు లడ్డు వేలం పాట ఏర్పాటు చేశారు. లడ్డు వేలం పాటలో హెూరాహెూరిగా జరిగిన వినాయక లడ్డు వేలం పాటలో ఆ విఘ్నేశ్వరుని లడ్డుని 1,70,000 రూపాయలకు కైవసం చేసుకున్నకుడుముల సత్తిరెడ్డి..(బృందం)ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అవిఘ్నేశ్వరుని ఆశీస్సులు మాపై ఉన్నందువల్లనే మాకు ఈ లడ్డు ను తీసుకోవడం జరిగిందని అన్నారు. లడ్డు వేలం పాటలోబొల్ల రామకృష్ణారెడ్డి, చాకలి అశోక్ కుమార్ మహమ్మద్ షఫీ,చిట్టి యాదవ్,సత్య రెడ్డి, మనోజ్ రెడ్డి, పాల్గొన్నారు.

# గోవింద్ ముసిలయ్య సేవలు మరువలేనివి

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.. -ఘనంగా గోవింద్ ముసిలయ్య వర్ధంతి వేడుకలు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ,జిల్లెల వెంకట్ రెడ్డినందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,మాజీ సర్పంచ్ అలాగే ఎంపీటీసీ గోవింద్ ముసిలయ్య వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పాల్గొని గోవింద్ ముసిలయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లార్పించారు. సర్పంచ్ గా ఎంపీటీసీగా గ్రామానికి ముసిలయ్య సేవలు మరువలేనివాని,అయన అడుగుజాడల్లో అయన కుమారులు నడవడం సంతోషకర విషయమన్నారు. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ,మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్,మాజీ చైర్మన్ మామిల్ల విట్టల్,మాజీ సర్పంచ్ లు యంపిటిసిలు గోవింద్ అశోక్,జెకె నరసింహ,జట్ట కుమార్,కట్న శ్రీశైలం బిఆర్ఎస్ నాయకులు జంగిలి కుమార్, సుదర్శన్ గౌడ్,శేఖర్,క్రిష్ణ గౌడ్, శ్రీధర్



గౌడ్,జె సురేందర్,రాజు,క్రిష్ణ,కె యాదగిరి,కే.భూపాల్, ఎంకిర్యాల నర్సిమా గౌడ్,జె మల్లేష్,ఈదులపల్లి నర్సిమ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జైజై గణేషా..
# బైబై గణేషా..!



**హైదరాబాద్ ,సెప్టెంబర్ 6 ప్రజావినికిడి,**
జైబోలో గణేశ్ మహారాజ్ కీ జై! గణపతి బప్పా మోరియా..! జైజై గణేషా.. బైబై గణేషా..! అంటూ భక్తులు నినాదాలు ఇస్తూ..కరతళాధ్వనులు చేస్తూ..భక్తి శ్రద్దలతో వీడ్కోలు పలుకుతుండగా.. గ్రేటర్ హైదరాబాద్‌లో బొజ్జగణపయ్యల నిమజ్జన శోభయాత్రలు గంగమ్మ ఒడికి వడివడిగా.. కన్నుల పండుగగా సాగా యి. ఈఊరేగింపులో లక్షలాది మంది భక్తులు పాల్గొని లోకంలో మొదటి పూజలందుకునే లంబోదరులను హుస్సేన్‌సాగర్ చెంతకు సాగనంపారు. ఇటు ఖైరతాబాద్ నుండి మహాగణపతి, అటు బాలాపూర్ నుండి నగర వ్యాప్తంగా వెలసిన గణనాథుల శోభయాత్ర హు స్సేన్ సాగర్‌కు చేరకుంది. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం మ.1.45గం.లకు పూర్తయ్యింది. బాలాపూర్ గణనాథుడి ని మజ్జనం ట్యాంక్‌బండ్‌పై 12వ క్రేన్ వద్ద సా.6.52 గం.లకు జరిగింది. గ్రేటర్‌లో మొత్తం 2.35 లక్షల విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరినట్టు అధికార వర్గాల సమాచారం. ఈ శోభయాత్రలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లే కుండా, జీహెచ్ఎంసి, పోలీసు, విద్యుత్, జలమండ లి, కలెక్టర్, హెచ్ఎండిఏ, రోడ్డు భవనాలు, వైద్య వి భాగాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్లు..
ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జన కార్యక్రమంలో ఏలాంటి అవాంఛనీయఘటనలు జరగకుండా అధికారులు పటిష్ఠ ఏర్పాట్లను చేపట్టారు. శోభాయాత్రను అడుగడుగునా సీసీకెమెరాలు, డ్రోన్లతో కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి పర్యవేక్షించారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి నిమజ్జన కార్యక్రమం సాఫీగా జరిగేటట్లు పర్యవేక్షించారు. 30వేల మంది పోలీసులు నిమజ్జన ఘట్టంలో విధులు నిర్వర్తిస్తున్నా రు. ఎక్కడా ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ప్రత్యే క చర్యలను చేపట్టారు. ఖైరతాబాద్ మ హా గణపతి నిమజ్జన ప్రక్రియ పూర్తి కావడంతో హైదరాబాద్ గణేష్ నిమజ్జనోత్సవం మరింత వేగం పుంజుకోనుంది. నగరంలోని అనేక ప్రాంతాల నుంచి విగ్రహా లు హుస్సేన్ సాగర్ బాట పట్టాయి. నేటి ఉ.10 గంటల వరకు నిమజ్జనోత్సవం జరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## బాలాపూర్ శోభాయాత్ర
బాలాపూర్ గణనాథుడి పూజా కార్యక్రమం ఉ.7.45 గం.ల ప్రాం తంలో పూర్తిచేసుకుని బాలాపూర్ పుర వీధుల్లో ఊరేగింపును ప్రారంభించారు. బాలాపూర్ వీధులు కాస్తంత ఇరుకుగా ఉండటంతో కాస్త నెమ్మదిగా శోభయాత్ర ప్రారంభమైంది. బాలాపూర్- నుండి చాంద్రాయణగుట్ట- ఫలక్‌నుమా మీదుగా చార్మినార్- అఫ్జల్‌గంజ్- ఎంజే మార్కెట్ మీదుగా శోభాయాత్ర అబిడ్స్, -లిబర్టీ చౌరస్తా మీదు గా ట్యాంక్‌బండ్ చేరుకున్నది. ఎంజే మార్కెట్ మీదుగా ట్యాంక్‌బండ్ వైపుగా బైక్‌లు, ఆటోలల్లో ఎంజే మార్కెట్‌కు గణనాథుల చేరుకుంటున్నాయి. భక్తులకు ఇ బ్బందులు తలెత్తకుండా నీరు, వైద్య సిబ్బంది, ఫైర్ ఇంజన్ ఏర్పాటుచేశారు. చార్మినార్, ఓల్డ్‌సిటీ మీదుగా గణనాథుల ఊరేగింపు పెరుగుతూ హుస్సేన్‌సాగర్‌కు చేరుకుం ది. విగ్రహాల నిమజ్జనం అర్థరాత్రి దాటాక కూడా కొనసాగుతున్నాయి. బాలాపూర్ గణేశ్ విగ్రహం ట్యాంక్‌బండ్‌పై 12వ క్రేన్ వద్ద సా.6.52 గం.లకు నిమజ్జనం పూర్తిచేశారు. గ్రేటర్ పరిధిలో ప్రధాన, చిన్నచిన్న చెరువుల్లోనూ గణేశ్ నిమజ్జనాలు జరిగాయి. మినీట్యాం క్ బండ్ సరూర్‌నగర్ చెరువులోనూ వేలాది విగ్రహాల నిమజ్జనమయ్యాయి. శనివారం అర్థరాత్రి దాటాక కూడా కొనసాగుతోన్న నిమజ్జనాలు.





## ట్యాంక్‌బండ్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే ట్యాంక్‌బండ్‌కు చేరుకు న్న సిఎం రేవంత్‌రెడ్డి.. గణపతుల నిమజ్జనాలను పరిశీలించారు. క్రేన్ నంబర్ 4 వద్ద నిమజ్జనాలను తిలకించారు. నిమజ్జనం ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదికపై నుంచి ప్రజలకు సీఎం అభివాదం చేశారు. భక్తులతో కలిసి 'గణపతి బప్పా మోరియా' అని నినాదాలు చేసి భక్తిని చాటుకున్నారు.

## మంత్రి పొన్నం ఏరియల్ సర్వే
దేశంలోనే ప్రతిష్టాత్మకంగా గణేష్ ఉత్సవాలు నిమజ్జనం హైదరాబాదులో ఘనంగా ప్రశాంతంగా జరుగుతుందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, డిజిపి జితేందర్, పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరిలతో మంత్రి ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. దేశంలోనే అంగరంగ వైభవంగా హైదరాబాద్‌లో గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.

## నిమజ్జనం ప్రశాంతం: డిజిపి జితేందర్
హైదరాబాద్ నగరంలో నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతోందని డీజీపీ జితేందర్ తెలిపారు. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం సకాలంలో పూర్తయినట్టు, బాలాపూర్ గణపతి శోభాయాత్ర కూడా ప్రశాంతంగా సాగిందని డీజీపీ తెలిపారు. నిమజ్జనం కోసం ప్రత్యేక బలగాలు విధులు నిర్వహిస్తున్నాయన్నారు. డీజీపీ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## ఖైరతాబాద్ శోభాయాత్ర ఇలా..
తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి గాంచిన ఖైరతాబాద్ వినాయకుని నిమజ్జన కార్యక్రమం ఆద్యంతం చూసేందు కు భారిగావచ్చి బారులు తీరారు. శు క్రవారం అర్ధరాత్రి 12గం.ల దాటాక చివరిసారిగా గణపతికి పూజారులు కలశపూజ నిర్వహించారు. శనివారం వేకువ జామున 69 అడుగుల ఎత్తు, 50 టన్నులున్న గణనాథుడి విగ్రహన్ని 26 చక్రాలు, 75 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పుతో ఉన్న భారీ టస్కర్‌పైకి చేర్చారు. సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్రను ప్రారంభించారు. ఉ.8 గం.లకు శోభాయా త్ర ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, తెలంగాణ సచివాలయం, ఎన్టీఆర్ గార్డెన్స్‌ల మీదుగా బా హుబలి క్రేన్ వద్దకు చేరిన మహాగణపతి నిమజ్జనం మ.1.45 గం. లకు పూర్తయ్యింది. అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను చేపట్టారు. ఈ ఏడాది శోభాయాత్ర సుమారు 2.5 కిలోమీటర్ల దూరం సాగింది. అశేష భక్తజనావళి ఆ పార్వతీ తనయుడు గంగ ఒడిలోకి చేరాడు.

## శోభాయాత్రలో అపశ్రుతి..
నగర శివారులోని మీర్‌పేట్ పరిధి న్యూగాయత్రి నగర్‌లో వినాయక నిమజ్జనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. క్రేన్ ఢీకొని ప్రసాద్‌బాబు అనే విశ్రాంత ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందారు. ఇది తెలిసిన క్రేన్ ఆపరేటర్ పరారయ్యారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బాలాపూర్ గణేశుడి వద్ద ఫోన్లు చోరీ చేస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు చోరీ చేసిన సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



